
# దేశానికి దేవుడిచ్చిన వరం అంబేద్కర్

## మాజీమంత్రి ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

చిలకలూరిపేట : బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తికాదని, మన దేశ ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపచేయడానికి స్వయంగా ఆ దేవుడు మనకు ఇచ్చిన వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలోని పలువార్డులు, పార్టీ కార్యాలయంలో జరిగిన భారతరత్న అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ రచన ద్వారా దేశానికి, ప్రజలకు అందించిన స్వేచ్ఛా, సమానత్వాల వల్లే భారతావని ఖ్యాతి ఖండాంతరాల్లో విలసిల్లుతోందన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని అత్యున్నత రాజ్యాంగాన్ని అంబేద్కర్ భారతీయులకు అందించారని ప్రత్తిపాటి కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్ట లక్షణం భారత పౌరులుగా మనం అలవరుచుకున్నామంటే దానికి కారణం అంబేద్కర్ మహానీయుడేనని ప్రత్తిపాటి చెప్పారు. దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వాన్ని, సంతోషాన్ని కాంక్షించి, వారి భవిష్యత్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడన్నారు. పాలకులు, ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవించి, నడుచుకోవడం వల్లే దేశమంతా ఒకేతాటిపై ఐకమత్యంగా ముందుకు సాగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆ మహానుభావుని ఆలోచనలు, ఆశయసాధనకు అనుగుణంగా బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, సంతోషం కోసం పాటుపడుతోందన్నారు. గత ప్రభుత్వం బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలే ప్రధానంగా పాలన సాగించిందని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకుల ప్రజాకంటక విధానాలతో విసిగి వేసారిపోయిన రాష్ట్రప్రజలు, తమకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించే పాలకులే కావాలని భావించి కూటమిప్రభుత్వానికి కనీవినీ ఎరుగని విజయం కట్టబెట్టారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, విశ్వాసాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రగతి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని పుల్లారావు స్పష్టంచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, ఇనగంటి జగదీష్, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, కొండా వీరయ్య, పొంగులూరి వెంగళరాయుడు, గంగా శ్రీనివాసరావు, కొల్లిశెట్టి శ్రీను, బడుగు జాకోబురాజు, పిల్లి కోటేశ్వరరావు, కాన్సిలర్ లు, పార్టీ నాయకులు, పలువురు య.సి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ గుంటూరు । బాపట్ల । పల్నాడు

# అణగారిన వర్గాల పురోగతి విద్యతోనే సాధ్యమని ఉద్బోధించిన మహనీయుడు అంబేద్కర్..!

## టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 14:**

సోమవారం అవనిగడ్డలోని నేరెళ్ల పాలెంలో కూటమి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకట గిరి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, జనసేన పార్టీ అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, రాష్ట్ర మత్స్యకార నాయకులు లకనం నాగాంజనేయులు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, బండే రాఘవ, షేక్ మొగల్ మురాద్ బేగ్, చెన్ను శివాజీ, దేగల రాఘవ, మేడికొండ విజయ్, కొల్లూరి వాసు, కొల్లూరి ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు

### మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్

### అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి -అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14:**

న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం జనసేన నాయకులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.. తొలుత కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మార్కెట్ ఫ్లైఓవర్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, తో కలిసి అంబేద్కర్ కు నివాళులర్పించారు.. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ దేశంలో మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారన్నారు. అంటరాని కుటుంబంలో పుట్టి, మహా వ్యక్తులలో మహోన్నతుడుగా ఆయన ఎదగడానికి కారణం విద్య ఒక్కటే కాదని దానికి తోడుగా కార్యసిద్ధి కూడా ఉండాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవలంబిస్తూ పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. అటువంటి వ్యక్తిని ఈ పుడమి ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని, వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో బడుగు బలహీన వర్గాలకి రిజర్వేషన్లు కల్పించి వారు ఉన్నతకి ఎనలేని కృషి చేశారని ఈ సంధర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు, కామిశెట్టి సాయిబాబు, కోకి రాజశేఖర్ రెడ్డి, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, మడసాని బాలాజీ, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, మేకల కార్తిక్, మేకల విజయ్ కుమార్, పాలపర్తి నాగేశ్వరరావు, పాలపర్తి శ్రీను, దండుప్రోలు బాలకోటి, పన్నటి పోలురాజు, చింత దుర్గ ప్రసాద్, దొంతి కిషోర్, దొంతి కిరణ్, చిల్లర గోకుల్ తరుణ్, గావిని జేస్వంత్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మరువరానిది

### – మంత్రి గొట్టిపాటి రవికుమార్

### అంబేద్కర్ అందించిన అతి పెద్ద ఆస్తి భారత రాజ్యాంగం

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి

### ఏడాది లోపు అద్దంకిలో లైబ్రరీని ఏర్పాటుకు హామి







**పెన్ పవర్, ఏప్రిల్ అద్దంకి 15**

భారతీయులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన అతిపెద్ద ఆస్తి రాజ్యాంగమే అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్ర మైన అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఒబూరువారిపాలెంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో అయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించే శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందని అన్నారు. దీనిని గుర్తించిన డా. బీఆర్ అంబేద్కర్ లండన్ యూనివర్సిటీల్లో పెద్ద చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదిగారని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. అంబేద్కర్ చదువుకు పెద్దపీట వేసినట్లు తెలిపిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వచ్చే ఏడాది కల్లా అద్దంకి నియోజకవర్గంలో అంబేద్కర్ పేరిట లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ఎన్నో దేశాల వారికి మార్గదర్శిగా ఉందని మంత్రి గొట్టిపాటి వివరించారు. దేశం గర్వించదగ్గ నాయకుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని మంత్రి గొట్టిపాటి అన్నారు. జాతీయ నాయకుడైన డా. బీఆర్ అంబేద్కర్ ను ఏ కులానికో, మతానికో ఆపాదించడం సరికాదన్నారు. ఆయన అనుసరించిన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐవీఎం సురేష్ సేవలు ప్రశంసనీయం

**కృష్ణాజిల్లా ఎస్.పీ ఆర్.గంగాధర్**
**జిల్లా విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ భవనం ప్రారంభం.**
**దాత సురేష్ ను సత్కరించిన ఎస్.పీ ఆర్.గంగాధర్..!**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 14:**
ఐవీఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ సేవలు ప్రశంసనీయమని కృష్ణాజిల్లా ఎస్.పీ ఆర్.గంగాధర్ అన్నారు. సోమవారం మచిలీపట్టణంలోని సుకర్లాబాద్ లో నూతనంగా నిర్మించిన జిల్లా విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కృష్ణాజిల్లా ఎస్.పీ ఆర్.గంగాధర్ అతిధులుగా విచ్చేసి నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ భవన నిర్మాణానికి జిల్లా విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘానికి ఇటీవల రూ.రెండు లక్షలు విరాళం అందించిన చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన ఐవీఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ను జిల్లా ఎస్.పీ గంగాధర్ అభినందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వేములపల్లి స్వితిన్ రాస్, విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు కే.హరి రాజేంద్రబాబు, ఉపాధ్యక్షులు పీ.శ్రీనివాసరావు, కోశాధికారి ఎల్.రాంబాబు, సభ్యులు ఎన్.వెంకటేశ్వరరావు, పీ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# బోలెం రామారావుకు జాతీయ బంగారు నంది ఆవార్డు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 24:**
ప్రముఖ రంగస్థల కళాకారుడు, విక్రమార్కుడు మూవీ ఫేమ్ బోలెం రామారావుకు ఉగాది, మహనీయుల ప్రత్యేక అవార్డుగా జాతీయ బంగారు నంది అవార్డు – 2025 లభించింది. ఉగాది, అంబేద్కర్ జయంతి అవార్డు ప్రత్యేక వేడుకల పేరుతో హైదరాబాద్ కు చెందిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో రామారావును సన్మానించి బంగారు నందిని అందించారు. ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ విఆర్.శ్రీనివాసరాజు, తెలంగాణ సాంస్కృతికశాఖ చైర్మన్, గద్దర్ కుమార్తె వెన్నెల, ఫిలిం చాంబర్ అధ్యక్షుడు రామకృష్ణాగౌడ్, నటుడు దొరైస్వామి, దైవజ్ఞ శర్మల చేతులమీదుగా రామారావు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, కళాభిమానులు రామారావుకు అభినందనలు తెలిపారు.

# మచిలీపట్నంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 14**
మచిలీపట్నం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక లక్ష్మీటాకీస్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించి అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి,ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు,రాష్ట్ర నాటక అకాడమీ కార్పోరేషన్ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ,మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్, 14:**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయం నందు పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది సమక్షంలో జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలను భారతదేశం వైపు తలెత్తి చూసేలా, భారత రాజ్యాంగాన్ని నిర్మించి చరిత్రపుటల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎన్నో వివక్షతల నడుమ తన చదువును పూర్తి చేసి అనేక డిగ్రీలను చేతబూని నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన ఆదర్శప్రాయుడు.ఆయన సాధించిన ఘనత గూర్చి చెప్పుకుంటే భారతీయ న్యాయవాది , ఆర్థికవేత్త , రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త , అతను దళిత బౌద్ధ ఉద్యమాన్ని ప్రేరేపించాడు. అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు.బ్రిటిష్ భారతదేశం యొక్క కార్మిక శాఖ మంత్రి, వైస్రాయ్ కార్యనిర్వాహక మండలి సభ్యుడు, రాజ్యాంగ ముసాయిదా కమిటీ , స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి లా మరియు



జస్టిస్ మంత్రి , మరియు చీఫ్ ఆర్కిటెక్ట్ గా భాద్యతలు నిర్వహించారు. అంబేద్కర్ గొప్ప విద్యార్థి, కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ విశ్వవిద్యాలయం రెండింటి నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్లు సంపాదించారు. మరియు న్యాయ, ఆర్థిక శాస్త్రం రాజకీయ శాస్త్రంలో తన పరిశోధనలకు పండితుడిగా ఖ్యాతిని పొందారు.రాజకీయ హక్కులు మరియు దళితులకు సామాజిక స్వేచ్ఛను సమర్థించడం మరియు భారత



రాష్ట్ర స్థాపనకు గణనీయంగా తోడ్పడ్డారు.1990 లో భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారత్ రత్నను మరణానంతరం అంబేద్కర్ కు ప్రదానం చేశారు. ఎంతకాలం జీవించామని కాదు, చరిత్రపుటల్లో ఎంత గా నిలిచామనేది ముఖ్యమని, ఆయన స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకుని అత్యున్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నామన్నారు.

# ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ షైనింగ్ స్టార్ అవార్డులు ఎంతో ప్రోత్సాహకరం - లంకిశెట్టి..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్,14:**



రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ యాజమాన్య జూనియర్ కళాశాలలో చదువుకుని ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన 52 మంది విద్యార్థి విద్యార్థులకు మంగళవారం రాష్ట్రస్థాయి సదస్సులో షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వడం అభినందనీయమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మరియు మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మాజీ అభివృద్ధి కమిటీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ దాదాపు పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలలో వారి యొక్క ప్రతిభను గుర్తిస్తూ ప్రభుత్వం 52 మందికి షైనింగ్ స్టార్ట్ అవార్డులు పేరుతో మంగళవారం లాప్ టాపలు మరియు శాలువాలుతో సన్మానించి తల్లితండ్రులు సమక్షంలో అభినందించే కార్యక్రమం వారికి ఎంతో ప్రోత్సాహకరమని బాలాజీ అన్నారు. ఈ ఏడాది కార్పొరేట్ కళాశాల కంటే దీటుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలను తీసుకొచ్చాయని బాలాజీ అన్నారు. ఇంటర్మీడియట్లో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ ఇ సి,ఎంఈసి, వంటి కోర్సులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ఆంధ్రప్రదేశ్ హై స్కూల్ మరియు మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు మరియు కస్తూరిబా గాంధీ బాలికల వికాస్ కాలేజీ, చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడి కాలేజీ లో చదువుతున్న అత్యధిక మార్కులు పొందిన 28 మందికి వృత్తి విద్యా కోర్సుల్లో అత్యధిక మార్కులు పొందిన 24 మందికి ఇవ్వడం అభినందనీయమని లంకిశెట్టి అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జూన్ మాసంలోనే బ్యాగులు పుస్తకాలు మధ్యాహ్న భోజ పథకాన్ని అమలు చేయడంతో విద్యార్థులు చదువులో మంచి ఫలితాలను చూపించారని బాలాజీ అన్నారు. పేద విద్యార్థులు పదో తరగతి వరకు ఏ విధమైన ఫీజులు లేకుండా ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని అదేవిధంగా ఇంటర్ వరకు కూడా ప్రభుత్వ కళాశాలలో ఏ విధమైన ఫీజు లేకుండా, యూనిఫారంలు కూడా ఇచ్చి చదువు అందిస్తే మరింతమంది చదువుకునే అవకాశం వస్తుందని బాలాజీ అన్నారు..

రాష్ట్రస్థాయిలో ప్రతిభగల విద్యార్థులను గుర్తించినట్లుగా జిల్లాస్థాయిలోకూడా ప్రతిభగల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గుర్తించి ప్రోత్సహించాలని బాలాజీ కోరారు. విద్యా విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యా ప్రమాణాలు మొదటి సంవత్సరమే బాగా పెరగటం శుభసూచకమని లంకిశెట్టి బాలాజీ అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో ఎంతోకాలంగా తక్కువ జీతంతో పనిచేస్తున్న పార్ట్ టైం మరియు కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులర్ అధ్యాపకులుగా గుర్తించి వారికి భరోసా కల్పించాలని కూడా బాలాజీ కోరారు.

# బాపట్లలో చరిత్రాత్మక అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పిన ఘనత అన్నం సతీష్ ప్రభాకర్ కే చెల్లుతుంది.

**దళిత,బహుజన ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్న అన్నం సతీష్ ప్రభాకర్.**
**ఆ మహనీయుడు అంబేద్కర్ తో పాటు ఈ మహనీయుడు**
**అన్నం సతీష్ ప్రభాకర్ ను సైతం జ్ఞాపకం చేసుకున్న నియోజకవర్గ ప్రజలు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14:**
బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని దళిత సంఘాల ప్రతినిధులు అప్పటికే డిమాండ్ చేస్తూ ఉన్నారు.కాదు కాదు ఆ ప్రాంతంలో మా నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయాలని ఇతర పార్టీ నాయకులు,మరో సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేస్తూ ఉన్నారు..అక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయటానికి వీల్లేదు అని అనాడు కొంతమంది ప్రజా ప్రతినిధులు సైతం పరోక్షంగా వ్యతిరేకించారు.ఒకవేళ తమను కాదని అక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తే రానున్న ఎన్నికల్లో ఓట్లు సైతం వేయమని ఓ సామాజిక వర్గ ప్రజలు సైతం హెచ్చరించిన సందర్భాలు సైతం లేకపోలేదు. అటువంటి ప్రజల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో ఎంతో సాహసోపేతంగా,ఎవ్వరూ ఊహించని విధముగా, ఎన్నో ఆటంకాలు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో,పట్టుదలతో,ధైర్యంగా అనాడు ఆసియాలో అత్యంత ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి బాపట్ల జమ్ములపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద 2018 ఏప్రిల్ 14 న ప్రారంభించటం జరిగింది..అనాడు ఆయన చేసిన కృషి ఫలితం నేడు ఎంతో మందికి మార్గదర్శం అయ్యింది.యావత్ దళిత బహుజన ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసింది.ఆనాటి నుండి నేటి వరకు కూడా అన్నం సతీష్ ప్రభాకర్ అంటే దళిత బహుజన ప్రజలకు ఎంతో ప్రేమ,అభిమానం.ప్రతి ఒక్కరూ అన్నం సతీష్ ప్రభాకర్ ను తమ కుటుంబంలో ఒకడిగా చేర్చుకొని ఎంతగానో ఆదరిస్తారు.నేడు డా బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆ మహనీయునికి నివాళులర్పించడంతోపాటు ఈ మహనీయుడైన అన్నం సతీష్ ప్రభాకర్ ను కూడా గుర్తు చేసుకోవడం విశేషం.



# అంబేద్కర్ ఆశయసాధన బీజేపీతోనే సాధ్యం

**యార్లగడ్డ లక్ష్మీ నారాయణ**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14:**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, డా. అంబేద్కర్ విద్య, సమానత్వం మరియు మానవ హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని ఆయన చూపిన మార్గం మన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు.అలాగే, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడంలో ముందుండి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ప్రముఖ స్థలాలను 'పాంచతీర్థ'గా అభివృద్ధి చేశారు. ఢిల్లీలో ఆయన నివాసాన్ని అంబేద్కర్ అంతర్జాతీయ స్మారక భవనంగా మార్చారు. అంత్యోదయ భావనతో చివరి వ్యక్తి వరకూ అభివృద్ధిని తీసుకెళ్లే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోంది.సామాజిక సమరసత కోసం అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి విద్య, ఉపాధి, మరియు సంక్షేమ కార్యక్రమాల్లో దళిత, గిరిజన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది ఈ కార్యక్రమంలో బీజేపీ బాపట్ల అసెంబ్లీ కన్వీనర్ మణి యాదవ్ పట్టణ అధ్యక్షులు బాలనారాయణ , మండల అధ్యక్షులు పేరి రెడ్డి సీనియర్ నాయకులు బాబు నాగేంద్ర , కామరాజుగడ్డ శ్రీనివాస్ , కొండారెడ్డి అనిల్ , సూర్యనారాయణ పలువురు నేతలు, కార్యకర్తలు, సామాజిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలని కొనసాగించాలి

**బాలల హక్కుల కమిషన్ మహిళ సభ్యురాలు పద్మావతి**





**పెన్ పవర్, ఏప్రిల్ 14, అద్దంకి**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విద్యావేత్త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు భత్తుల పద్మావతి అన్నారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తి గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు .పాఠశాల పరిశుభ్రతలను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం టిఫిన్లు స్నాక్స్ వంటి తినుబండారాలు సక్రమంగా అందిస్తున్నారా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు మెనూ సక్రమంగా ఇస్తున్నారని కమిషన్ సభ్యులు పద్మావతికి తెలుపగా ఎస్ఓ శ్రీలక్ష్మిని పాఠశాల సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ శ్రీలక్ష్మి తో పాటు ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు

# ఘన నివాళులర్పించిన దళిత నేతలు అధికారులు ప్రజాప్రతినిధులు..!

### వాడ వాడల అంబేద్కర్ జయంతి వేడుకలు.







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్, 14:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కృష్ణాజిల్లాలోని అన్ని గ్రామాలలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహాల కు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించగా ఆయా కార్యక్రమాలలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు పలు గ్రామాలలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ కు జోహార్లు అర్పించారు మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడంతోపాటు లక్ష్మీ టాకీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర జిల్లా ఎస్పీ గంగాధరరావు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు బుల్లయ్య పాటు జిల్లా ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు దళిత సంఘ నాయకులు తదితరులు ఘన నివాళులర్పించారు అలాగే అవనిగడ్డ నియోజకవర్గ



పరిధిలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించగా

అవనిగడ్డలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు చల్లపల్లి దళితవాడ వద్ద అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ టిడిపి ఇంచార్జ్ లతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు పెడన నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పలు గ్రామాలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలయసి నివాళులర్పించారు అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

చిలకలూరిపేట : నిరంతర అధ్యయనం సాధారణ వ్యక్తిని కూడా గొప్పవారిగా చేస్తుందని, అందుకు ఉదాహరణ డా.బి.ఆర్ అంబేత్కర్ అని స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ నరేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పాత కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబా సాహెబ్ అంబేత్కర్ 134వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేత్కర్ జీవితం తెరిచిన పుస్తకం అన్నారు. ఆయన నూతన బౌద్ధ మత సిద్ధాంతాలను ప్రబోధించారన్నారు. ఆయన ఆలోచన విధానాలు అందరికీ ఆచరణీయాలని నరేంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జివియస్ ప్రసాద్, పమిడి రాజకుమార్ తో పాటు సీనియర్ న్యాయవాదులు ఆర్ .వెంకటేశ్వరావు, రామకృష్ణ, హుస్సేన్, కొడాలి నాగేశ్వరావు, పోతుల వెంకట్,దాసరి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థిని అభినందించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షల్లో పట్టణానికి చెందిన కొల్లా ఉమామహేశ్వరరావు కుమారుడు కొల్లా సాయి ఆకాష్ 470కి గాను 465 మార్కులతో టౌన్ ఫస్ట్ గా ఉత్తమ ప్రతిభను కనపరచినందుకు, ఆ విద్యార్థిని దుస్సాలువతో సత్కరించి, అభినందించిన తెలియచేసిన మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ....

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14:**

భారతీయులు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు నేటి తరం యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలి బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుంది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి నేటి తరం యువత నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

## ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

ఎడ్లపాడు : గ్రామం లోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎస్.ఐ టి శివరామకృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారనే విషయం తెలిసిందే అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు తో అఖిలేష్ యాదవ్ కృషి

### అంబేద్కర్ జయంతి వేడుకలలో మేధ శ్రీనివాసరావు వెల్లడి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14:**

సోమవారం నాడు అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయము (మేధ కాలేజీ బాపట్ల ప్రాంగణము) నందు జరిగిన వేడుకలలో కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ మైన బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార సాధన సాకారం చేసే దిశగా అఖిలేష్ యాదవ్ (పిచ్చిడే (వెనుకబడిన) దళిత అల్పసంఖ్యాక ఆదివాసి అగ్రవర్ణ పేదలు) సామాజిక న్యాయ సూత్రంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. అఖిలేష్ యాదవ్ ఫార్ములాతో గత లోక్ సభ ఎన్నికలలో ఉత్తరప్రదేశ్ లో 37 స్థానంలో విజయం సాధించి సింగిల్ లార్జెస్ట్ పార్టీ గా అవ తరించడమే కాకుండా కాంగ్రెస్ ఆరు స్థానాలు గెలు పొందటానికి దోహదపడినట్లు గుర్తు చేశారు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చట్టం ప్రచారం వక్ఫ్ బోర్డులో మహమ్మదీ యేతరులు సభ్యులుగా నియమింప పడటానికి దోహదపడే అంశాలు మరియు వక్ఫ్ ఇవ్వాలని ఇవ్వవలనంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం మతము ను అనుసరిస్తున్నట్లు రుజువు కావాలని అంశాలు మొదలైన వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు బాబా సాహెబ్ జయంతి సందర్భంగా అతిధులు కేకు కోసిన తర్వాత ఆహుతులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథి కామ్రేడ్ సిహెచ్ గంగయ్య సిపిఐఎం పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికవాదం ప్రాథమిక హక్కులు మొదలైన మౌలిక సూత్రాలు మార్చటానికి బిజెపి ప్రయత్నిస్తున్నదని దానిని నిరసించాలని చెప్పారు అంబేద్కర్ చెప్పిన సూత్రాలు నేటికీ ఆచరణీయమని సమసమాజ స్థాపనకు దోహదపడతాయని విశ్లేషించారు జెట్టి జోసెఫ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తన సందేశంలో అంబేద్కర్ అనేక వ్యయ ప్రయాస కోర్చి భారత రాజ్యాంగాన్ని తయారు చేశారని ప్రస్తుత పాలకులు తమ స్వార్థం కోసం దానిని మార్చాలని చూస్తున్నారని ప్రజలందరూ ఈ అంశాలు గమనించి



జాగరుకత తో వ్యవహరించాలని అభిలాషించారు సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ తన సందేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదీ అని ఈరోజు బడుగు బలహీన వర్గాలు ఉన్నతమైన స్థానాలలో ఉండటానికి ఆ రాజ్యాంగము దాని తయారుచేసిన అంబేద్కర్ గొప్పతనమేనని గుర్తు చేశారు తన పార్టీ సహా చరులతో. కలిసి పాల్గొన్నారు దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ ఆయన చదువు అందరికీ అందుబాటులో లేని సమయంలోనే అనేక మాస్టర్ డిగ్రీలు పీహెచ్ డి లు జయప్రదముగ పూర్తి చేసి ప్రపంచ మేధావి అని పిలవబడటానికి సర్వదా అర్హులని రుజువు చేసినట్లుగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు , భాస్కర్ రావు నాగేశ్వరరావు తిరుమల రెడ్డి బాపట్ల పట్టణ నాయకులు కామ్రేడ్ కె శరత్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి బహుజన నాయకులు కొండ్రు శరత్ కుమార్ మొర్ల చిన్న వెంకటేశ్వరరావు విల్సన్ బోయిన సూరిబాబు యాదవ్ దూళి పూడి బసవయ్య దర్శి భాస్కరరావు అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీవలి సెక్రెటరీ అబ్దుల్ కరీం షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే









**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య .టిటిడి కళ్యాణమండపం దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి ముక్కోణపు పార్క్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి అంశాలే ఇందుకు మేలిమి ఉదాహరణలుగా ఆయన పేర్కొన్నారు. పేదింటిలో పుట్టి స్వయం కృషితో ఎదిగి, జీవితాంతం బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలిచిన అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, అనుసరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, స్వేచ్ఛగా ఆత్మగౌరవంతో బతకడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.మంచి నడవడిక, విద్య, ఆర్థిక స్వావలంభన ఆత్మగౌరవానికి పునాదులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరి అమర్నాథ్ , ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14:**

ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జమ్ములపాలెం బ్రిడ్జి వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్గనైజేషన్ సభ్యులు రెయిన్ బో సంస్థ అధినేత చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఆర్డిఓ గ్లోరియా, తాహసిల్దార్ సలీమా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యులు చంద్రశేఖర్ మజ్జిగ సరఫరా చేయడం సంతోష నియమన్నారు. స్నేహితులందరూ కలిసికట్టుగా ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలవడం గర్వించదగ్గ విషయమని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పేదలకు చేదోడుగా నిలవాలని ఆకాంక్షించారు. పంపిణీ కార్యక్రమంలో తహసిల్దార్ సలీమా, ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, నల్లపాటి కిషోర్, విన్నకోట శ్రీనివాసరావు, పులిపాటి అమ్మయ్య, నరాల శెట్టి నాగరాజు, ఓటికుండల లక్ష్మణరావు,బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా కారంపూడి తహసీల్దార్ ఘననివాళి



**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 14**

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కారంపూడిలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ అవార్డు ను అందుకున్న జాఫర్ ని అభినందించిన ప్రత్తిపాటి..

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, విద్య, సామజిక, సేవ రంగాలలో పాల్గొన్న నేపథ్యంలో ఇటీవల ప్రకటించిన జాతీయ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రయివేట్ ఉపాధ్యాయులు షేక్ జాఫర్. ఈ సందర్భంగా అవార్డు ను అందుకున్న జాఫర్ ని దుస్సాలువతో సత్కరించి , అభినందించిన మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.



# మద్దిబోయిన వెంకటేష్, జయంతి వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**
తెలుగుదేశం పార్టీ కోసం మనం ఏమి చేశాం అనే మాటకు నిలువెత్తు రూపం, మద్దిబోయిన కుటుంబం పార్టీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరగటం మరణించటం జరిగింది. మద్దిబోయిన వెంకటేష్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు ఆ కుటుంబానికి మనం ఏమి చేసినా ఎన్నిచ్చినా ఏమి చేయాలన్నా ఆ కుటుంబం రుణం తీర్చుకోలేము.ఎదిగొచ్చిన బిడ్డ మరణించటం ఆ తల్లిదండ్రులు పడే వేదన ఆ కుటుంబ సభ్యులు పడే ఆవేదన మాటల్లో ఎలా చెప్పాలి ఆ కుటుంబ సభ్యులు మా మనసులో ఎల్లప్పుడూ ఉంటారు మా సొంత కుటుంబం మా కళ్ళముందే వెంకటేష్ ఉన్నాడు అనడానికి నిదర్శనం ఈ కార్యక్రమం ఈ మదర్ థెరిసా విగ్రహం అంటూ.. మద్దిబోయిన వెంకటేష్ జన్మదిన పురస్కరించుకొని ముందుగా మద్దిబోయిన వెంకటేష్ జ్ఞాపకార్థంగా నిర్మించిన మదర్ థెరిసా విగ్రహానికి ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ కే కట్ చేసి మరియు ఎండల కాలం పేదలకు ఇబ్బంది లేకుండా మంచినీరు చలివేంద్రం ప్రారంభించి వెయ్యి మంది పైచిలుకు నిరుపేదలకు మహా అన్నదాన కార్యక్రమాని ప్రత్తిపాటి ప్రారంభించారు. వేల మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మద్దిబోయిన వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తూ. నీ ఆత్మకు శాంతి కలగాలనీ కోరుకున్నారు. ఇక్కడ వచ్చిన మద్దిబోయిన కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులకు అందరికీ నా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నా కొడుకు మద్దిబోయిన వెంకటేష్ మరణం మేము జీర్ణించుకోలేనిదే కానీ మా మధ్య మా తోటి మా మనసులో ఎల్లప్పుడూ ఉన్నాడు మా మద్దిబోయిన కుటుంబ సభ్యులు మనసులో ఎప్పుడూ ఉంటాడు.. ఈరోజు మా ప్రియతమ నాయకుడు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విచ్చేసి మా బిడ్డ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం మాకెంతో సంతోషంగా ఉంది ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధ్యరథ మహారథులు టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో పాల్గొన్న నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వ కార్యదర్శి మద్దిబోయిన శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన దింతెనపాడు అంబేద్కర్ యూత్




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**
చిలకలూరిపేట : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఎడ్లపాడు మండల పరిధిలోని దింతనపాడు గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడడంలో ఆయన కీలక పాత్రను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఈ రోజు జరుపుకుంటారు. అనంతరం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్, పిల్లలు పలువురు పాల్గొని నివాళులర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ 134 జయంతి





**పెన్ పవర్, ఏప్రిల్ 14, అద్దంకి**
డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆసియా సాధనాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అద్దంకి నియోజకవర్గం బిఎస్పి అధ్యక్షులు మంద జోసెఫ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమం సందర్భంగా బంగ్లా రహదారి కి వెళ్లే మార్గంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు మందా జోసఫ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి , తాళ్లూరి బాబురావు , సిహెచ్ కోటయ్య , బుజ్జి, నాగరాజు, రోషన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**
చిలకలూరిపేట: జ్ఞనేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో సోమ వారం ఆ సంస్థ కార్యాలయంలో దళిత జనబంధు, ప్రపంచ మేధావి డా. బాబా సాహెబ్ అంబేత్కర్ 134వ జయంతి కార్యక్రమం జరిగింది. తొలుత అంబేత్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కళ్యాణ మంటపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా పాల్గొని మాట్లాడారు. డా.అంబేత్కర్ సమాజానికి చేసిన సేవలను వివరించారు. అనంతరం దాదాపు 100 మందికి అల్పాహారం అందజేశారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు నలమాల దానయ్య, జెర్రిపోతుల బుల్లిబాబు, వడ్లన చంద్రం, బెజ్జం రవి, దాసరి మనోజ్ కుమార్ తో పాటు, మాజీ ఏజిపి న్యాయవాది దాసరి చిట్టిబాబు, జెవివి రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, న్యాయవాది ఇనగంటి శివ నాగరాజు, షేక్ భాష ,షేక్ బాజీ, తదితరులున్నారు.




## కొచ్చర్ల చందు ను సత్కరించి అభినందనలు తెలిపిన: టీవీ, రంగస్థల సినీ నటుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్త వరపు సురేష్ బాబు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:**
యడ్లపాడు: మండల కేంద్రం యడ్ల పాడు గ్రామానికి చెందిన ప్రముఖ టీవీ రంగస్థల , సినీ నటుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త పుడమి ఇన్ఫ్రాటెక్ అధినేత ముత్తవరుపు సురేష్ బాబు సోమవారం నాడు ప్రముఖ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఉపాధ్యక్షుడు కొచ్చర్ల చందు ను శాలవతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూఇటీవల యడ్లపాడు గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య ఏట జరిగే నాటకోత్సవాలను పురస్కరించుకొని సమాజ చైత్యానానికి సమాజాభివృద్ధికి కృషి చేసే వారిని గౌరవించుకోవటం మన సాంప్రదాయం గా చేస్తున్న కార్యక్రమాలలో బాగంగా యడ్లపాడు మండలానికి సంబంధించిన పాత్రికేయులు,మీడియా ప్రధినిధులు,వివిధ రంగాలలో కార్యక్రమాలను నిర్వహించిన వారిని సత్కరించటం జరిగింది. అయితే నాటి కార్యక్రమం నాడు పాత్రికేయులు కొచ్చర్ల చందు అందుబాటులో లేని కారణంగా నేడు ఆయనను ప్రత్యేకంగా గ్రామ పెద్దలు నాటక కమిటీ సభ్యుల మధ్య సత్కరించటం జరిగిందనీ తెలిపారు. అత్యధిక విద్యాధికుడైన చందు 4 ఎస్టేట్ గా పిలవబడే మీడియా రంగంలో తన వార్తల ద్వారా సమాజ జాగృతి కోసం విశేష కృషి చేయడమే కాకుండా గ్రామంలోని పిల్లలకు ట్యూషన్ చెపుతూ చదువులలో వారు రాణించేందుకు తనవంతు పాత్ర పోషిస్తూనే ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట చేసే సేవ కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించటం అభినందనీయమని ముత్తవరపు సురేష్ బాబు కొచ్చర్ల చందు ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మరణం లేని మహా మనిషి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: తోట రాజ రమేష్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14**
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిలకలూరిపేట జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు మాత్రమే నాయకుడు కాదని, అన్ని జాతులు ఆయనకు రుణపడి ఉన్నాయని తెలియజేశారు. అలాగే భారతదేశం గర్వంగా చెప్పుకునే ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో, భారత రాజ్యాంగం రూపకల్పనలో, అందరికీ ఓటు హక్కు కల్పనలో ఆయన పాత్ర అమోఘం, అనిర్వచనీయం మరియు మాటల్లో చెప్పలేనిది అని అన్నారు. ఆయన సూచించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు అంబేద్కర్ వాది,అంబేద్కర్ ఆశయాల సాధన కోసం జనసేన పార్టీ అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు కట్టుబడి పనిచేస్తున్నారు అని అన్నారు. ఆయన కలలు కన్నా సమాజం సాధించినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని అన్నారు.ఈ



కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ సుభాని, అచ్చుకోల బ్రహ్మ స్వాములు, మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్,కూరపాటి శివశంకర్, ముద్ద యోబు, కరిముల్లా, శ్రీను మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వితరణ
### పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ




**పెన్ పవర బ్యూరో బాపట్ల ఏప్రిల్14:**
బాపట్ల జిల్లా జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు పట్టణ ఎస్ఐ చంద్రావతి చేతుల మీదుగా కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జంగ జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పేద మహిళకు కుట్టు మిషన్ అందించడం శుభపరిణామం అన్నారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చేగూడి మరియదాసు,ఉపాధ్యక్షులు బడుగు భరత్,ప్రధాన కార్యదర్శి జంగం దాసు,కోశాధికారి కత్తి రాజు, ఉత్తమ అవార్డు గ్రహీత కాగిత ప్రశాంత్ రాజు, కాగిత స్టాలిన్, బిజిలి,షాలెం రాజు, సీనియర్ జర్నలిస్టు రాజా అంబేద్కర్,ప్రతాప్,బాబు,పర్రె కోటయ్య తదితరుల పాల్గొన్నారు.




## కారంపూడి మాజీ ఉపసర్పంచ్ మృతి



**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 14:**
కారంపూడి పట్టణంలోని టిడిపి సీనియర్ నేత మాజీ ఉపసర్పంచ్. బొమ్మిన వీర బ్రహ్మం .తండ్రి (బొమ్మిన వెంకయ్య) .నిన్న రాత్రి ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. వీర బ్రహ్మం. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర పోషించారు .2014 నుండి 2019 వరకు కారంపూడి ఉప సర్పంచ్ గా పనిచేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు .వీర బ్రహ్మం. భార్య .కుమారుడు. కుమార్తె ఉన్నారు...

## సంతమాగులూరు మండలంలో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి



**పెన్ పవర్, ఏప్రిల్ 14, అద్దంకి :**
నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలో 134 వ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సంతమాగులూరు లో మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తాసిల్దార్ రవిబాబు డిప్యూటీ తాసిల్దార్ రాఘవ రావు, ఆర్ ఐ రామారావు, విఆర్వోలు సిబ్బంది కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సంతమాగులూరు ఎస్సీ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి తాసిల్దార్ రేవు బాబు, సీనియర్ పాత్రికేయులు గుర్రాల రామ్మోహన్ వికలాంగుల మండల అధ్యక్షులు కోటేశ్వరరావు గ్రామస్తులు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలోని వెలలచెరువు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గంటనపాటి గాబ్రియేలు, తలమల అశోక్, రవి, బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# డ్వాక్రా మహిళకు రుణాలు అందజేసిన ఎమ్మెల్యే







**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముక్కోనపు పార్కు దగ్గర భారీ బహిరంగ సభ నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుక సందర్భంగా ఎస్సీ ఎస్టీ మరియు బీసీ 138 మెప్మా మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 40 లక్షల రూపాయలని రుణం అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర మైక్రో ఆర్ట్ చేసిన మహితా ని అభినందించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ మరియు యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ . మున్సిపల్ కమిషనర్ రషీద్ మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ జీవించే ఉన్నారు: వెంకటేష్



**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 14**

రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ జీవించే ఉన్నారని చీరాల వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వెంకటేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా మరియు చీరాల నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, అభిమానులు మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్: ఎమ్మార్వో



**చిన్నగంజాం,పెన్ పవర్,ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికి నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని చిన్నగంజాం తహసీల్దార్ ప్రభాకర్ రావు కొనియాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలను కార్యాలయ సిబ్బందితో కలిసి ఆయన ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.వీఆర్వోలు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పసుమర్రు మేజర్ కాలువ పూడికతీత పనులు ప్రారంభం



**పెన్ పవర్, ఏప్రిల్ 14, అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు సమీపంలో వున్న అద్దంకి బ్రాంచ్ కాలువ చీలిక లో భాగంగా మక్కెనవారి పాలెం సమీపంలోని పసుమర్రు మేజర్ కాలువ పూడికతీత పనులను సోమవారం గ్రామస్తులు ప్రారంభించారు. కాలువలోని నాచు, కాలువ వెంబడి చిల్లచెట్లు తొలగింపు మరియు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ తెదేపా నేతలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ముఖ్యంగా సాగర్ కాలువలో పూడిక తీత మర్చిపోయారని ఆరోపించారు. గత ప్రభుత్వం వ్యవసాయ శాఖ నిధులను దారి మళ్లించిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, డిసి మెంబర్ కంచేటి ఎలమందయ్య,కంచేటి మురళి, కొప్పాక కొండలు, చెన్నుపల్లి నీటి సంఘం అధ్యక్షులు మందపాటి పద్మావతి,అంకమ్మరావు,గోవిందయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



**వేటపాలెం,పెన్ పవర్,ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ చీరాల కార్యాలయంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆయన సూచించిన రాజ్యాంగం మార్గం అనేది భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయం రాజ్యాంగ విలువలతో భారతదేశాన్ని ఒక ఉన్నత స్థితికి తీసుకు వెళ్ళవచ్చు అని చెప్పిన మాటలను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్ కే నాయుడు, తోట అశోక్ చక్రవర్తి, నూతక్కి రాకేష్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ ప్రధాన కార్యదర్శి దోగుపర్తి లలిత్ కుమార్ నివాళులర్పించడం జరిగినది.

# గోనసపూడిలో అంబేద్కర్ జయంతి



**చిన్నగంజాం,పెన్ పవర్,ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామని చిన్నగంజాం మండలం గొనసపూడి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు అన్నారు.సోమవారం అంబేద్కర్ జయంతిని గోనసపూడి గ్రామంలో నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విక్రం నారాయణరావు మాట్లాడుతూ నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం:ఎస్సై



భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలు అందరూ కాపాడాలని ఇంకోల్లు ఎస్సై సురేష్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని ఇంకోల్లు పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి, సమాజానికి చేసిన సేవలు మరువరానివి

### అంటరానితనాన్ని పారద్రోలి సమసమాజాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు.

### భారత రాజ్యాంగాన్ని రచించిన మేధావి అంబేద్కర్



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ,సమసమాజ స్థాపనకు చేసిన కృషి ఎన్నటికీ మరువరానివని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండలం వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల వైసీపీ కన్వీనర్ రవికుమార్ అధ్యక్షత వహించగా, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, కొమరోలు ఎంపీటీసీలు షేక్ సుభాని , ఎన్ తిరుపతి రాజు,,కొమరోలు మండలం వైసిపి సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు వెంకట నాయుడు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి దేశ అభివృద్ధి సంక్షేమానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించి సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి అందించిన సేవలు ఎన్నటికీ మరువరానివని అన్నారు. దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు . మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి మాట్లాడుతూ, పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ గొప్ప చదువులు చదివి గొప్ప మేధావిగా మారి భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రఖ్యాతిగాంచారని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన చూపిన బాట అందరికీ ఆదర్శప్రాయం అని వివరించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ కు నివాళు లర్పించారు.

## సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్: ఎస్సై





**వేటపాలెం,పెన్ పవర్,ఏప్రిల్ 14**

కుల, మత, వర్గ భేదాలు లేకుండా దేశ పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించిన అంబేద్కర్ చిరస్మరణీయుడని వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం వేటపాలెం పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. స్టేషన్ సిబ్బందితో కలిసి వెంకటేశ్వర్లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా తమకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తామని ఎస్సై వెల్లడించారు.

## అంబేద్కర్ అందరివాడు : ఆమంచి



**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అన్నారు. ఆయన వల్ల అనేక వర్గాలు సంక్షేమ ఫలాలు అందుకుంటున్నాయని చెప్పారు. ప్రజలందరికీ సమానంగా హక్కులు బాధ్యతలను రాజ్యాంగం ద్వారా ఆయన ఇచ్చారన్నారు.పలువురు దళిత నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

చంద్రశేఖరపురం మండలంలోని దర్శిగుంట పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు నేషనల్ హైవే 167/బి పక్కన గల స్థలాన్ని గ్రామస్తులతో కలిసి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి, ఎస్సీ మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు,చావా చంద్రశేఖర్, గోదాసు జయరాములు, పావలి తిరుపతయ్య గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.